కోరుట్ల రూరల్: వెంకటాపూర్ స్టేజీ వద్ద పాదయాత్రగా వస్తున్న రైతులు

వేదికపై మాట్లాడుతున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యేలు సంజయ్, గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఇతర ప్రజాప్రతినిధులు

మేడిపల్లి వద్ద ఫిజియోథెరపీ చేసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

జన నీరా 'జనం'

అన్నదాతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మంగళవారం చేపట్టిన రైతు పాదయాత్ర విజయవంతమైంది. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టగా రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు ప్రకటించారు.

-కోరుట్ల, నవంబర్ 12

జగిత్యాలకు తరలివచ్చిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి

వెల్గటూర్: ఎండపల్లిలో సమగ్ర సర్వే చేస్తున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

- రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ సత్యప్రసాద్
- శాఖాపూర్, ఎండపల్లిలో కొనుగోలు కేంద్రాల తనిఖీ

వెల్గటూర్, నవంబర్ 12: ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శాఖాపూర్, ఎండపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, మాట్లాడారు. సెంటర్లకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం మాయిశ్చర్ రాగానే తూకం వేసి త్వరగా మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు పెట్టినా చేసిన అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎండపల్లి మండలంలోని కొత్తపేట శాతవాహన జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్లును పరిశీలించారు. ఫ్యాక్టరీ మిల్లులో పత్తి ఉత్పత్తి అవుతున్న ప్రక్రియ అడిగి తెలుసుకున్నారు. మిల్లులోని పలు రికార్డులు పరిశీలించారు. ధర్మ కాంట రైతు తీసుకువచ్చిన పత్తిని క్వింటాల్‌కు మద్దతు ధర ఎంత చెల్లిస్తున్నారు..? ప్రభుత్వ ధర ప్రకారం చెల్లిస్తున్నారా..? లేదా..? అని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎండపెల్లి మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. కుటుంబ సభ్యుల వివరాలు తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఆర్డీవో పులి మధుసూదన్, డీఆర్డీవో రఘువరణ్, ఎమ్మార్వోలు ఆర్ శేఖర్, రవికాంత్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో శ్రీనివాస్, ఆర్ రాజేశ్వరీ పాల్గొన్నారు.

సమగ్ర నివేదిక సిద్ధం చేసుకోవాలి

జగిత్యాల, నవంబర్ 12: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీ సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల వారీగా ప్రగతి నివేదికను అడిగి తెలుసుకున్నారు. శాఖల సమావేశంలో డీఈవో జగన్మోహన్ రెడ్డి, డీఆర్డీవో రఘువరన్, డీడబ్ల్యూవో నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పెగడపల్లి, నవంబర్ 12: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీఆర్డీవో రఘువరన్ ఆదేశించారు. ఐతుపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ, కేంద్రాల్లో రైతుల వారీగా ధాన్యం తూకం వేయాలని, ధాన్యం తూర్పార బట్టి, తేమ శాతం వచ్చాకే తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం సమత, సీసీలు సత్యం, రవీందర్, తిరుపతి, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో రఘువరన్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కథలాపూర్, నవంబర్ 12: కథలాపూర్‌కు చెందిన నల్ల గంగాధర్‌కు రూ. 22,500, కలికోటకు చెందిన గంగారెడ్డికి రూ. 40 వేలు, రాజారెడ్డికి రూ. 45 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు శేఖర్, తదితరులున్నారు.

పరామర్శ

రాయికల్, నవంబర్ 12: మండలంలోని అయోధ్య, కుమ్మరిపల్లె గ్రామాలకు చెందిన అల్లెపు గంగారాజం, పాకాల శ్రీవర్ధన్, మాదాడి వెంకటేశ్వర్ రావు కూతురు నిత్యశ్రీ, కిష్టంపేటకు చెందిన తిరుమల జ్యోష్న ఇటీవల మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గోపి రాజిరెడ్డి, జగదీశ్వర్, మాజీ ప్రజాప్రతినిధులు గంగారెడ్డి, గుమ్మడి భూమయ్య, భారతి, తదితరులున్నారు.

ఉపాధ్యాయులను వేధించడం సరికాదు

సారంగాపూర్, నవంబర్ 12: సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను టార్గెట్ పేరుతో వేధించడం సరికాదని టీపీటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్, రఘుపతి, ప్రకాశ్, మధుసూదన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

మారుతీనగర్, నవంబర్ 12: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాంట్రాక్టర్లకు అవగాహన సదస్సు

మేడిపల్లి, నవంబర్ 12: మండల కేంద్రంలోని కృష్ణప్రియా ఏజన్సీలో అంబుజా సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం కాంట్రాక్టర్లు, తాపీ మేస్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంజినీర్ పవన్ కృష్ణ, అంబుజా సిమెంట్ టెక్నికల్ అధికారులు కృష్ణ, వెంకట్ మాట్లాడుతూ, ఇండ్ల నిర్మాణాల్లో సలాక, ఇసుక, సిమెంట్ వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీలర్ దాసరి గణేశ్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పాలం బాట

పెగడపల్లి/కథలాపూర్/మేడిపల్లి, , నవంబర్ 12: పెగడపల్లి మండలం నందగిరి, కథలాపూర్ మండలం భూషణరావుపేట, కథలాపూర్, భీమారం మండలం దేశాయిపేట, గోవిందారం గ్రామాల్లో మంగళవారం ట్రాన్స్‌కో అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ జగిత్యాల డీఈ రాజిరెడ్డి, గొల్లపల్లి సర్కిల్ ఏడీఈ వరుణ్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈలు దివాకర్‌రావు, వెంకటరెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వెల్గటూర్, నవంబర్ 12: వెల్గటూర్‌కు చెందిన రేగుంట చిలుకమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు పరామర్శించారు. అలాగే, ఎండపల్లి మండలం పాతగూడూర్, గుల్లకోట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Aleti Srinivas, S/o. Aleti Raji Reddy (Old Name), H.No. 8-7-297/2/2, Flat No-A2, Sri Vinayaka Towers, Hanumannagar, Karimnagar Town & Dist, TS. My Name was changed to Aleti Srinivas Reddy, S/o. Aleti Raji Reddy (New Name)
NTK-335393

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని కార్యాలయాల సముదాయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

రెవెన్యూ ఉద్యోగుల నిరసన

జగిత్యాల/మల్లాపూర్/పెగడపల్లి, నవంబర్ 12: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులపై దుద్యాల మండలంలో జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా కార్యాలయాల సముదాయములో రెవెన్యూ ఉద్యోగులు, టీఎన్జీవోస్, జేఏసీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్ మాట్లాడుతూ, వికారాబాద్ కలెక్టర్, రెవెన్యూ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఆయా ఉద్యోగ సంఘాల నాయకులు హనుమంతరావు, ఎంఏ షాదాబ్ హకీమ్, భూమయ్య, కిరణ్, సుమన్, సంతోష్, తిరుపతి వరప్రసాద్, మహమూద్, నాగేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, షాహిద్ బాబు, రవిచంద్ర, రవీందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హరి ప్రసాద్, భువనేశ్వర్, కుమారస్వామి, సురేందర్, భాస్కర్, శ్రీనివాస్, మురళి, చంద్రిక, మమత, శైలజ, విజయలక్ష్మి, అర్చన, నాగరాజు, చంద్రయ్య, ముజాహిద్ ఖాన్, అరుణ, అజీం, ఉద్యోగులు పాల్గొన్నారు. మల్లాపూర్ తహసీల్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తహసీల్దార్ వీర్‌సింగ్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సురేశ్‌కుమార్, రాజేశ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల వద్ద అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవోల సంఘం ప్రధాన కార్యదర్శి మహేందర్, తహసీల్దార్ రవీందర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

రాయికల్/మల్యాల/మల్లాపూర్, నవంబర్ 12: ధాన్యం కొనగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆదేశించారు. రాయికల్ మండల కేంద్రంతోపాటు ఇటిక్యాల, అల్లీపూర్, మల్యాల మండల కేంద్రంతో పాటు ముత్యంపేట, మల్లాపూర్ మండలం రేగుంట, చిట్టాపూర్, సాతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, తహసీల్దార్లు ఖయ్యూం, వీర్‌సింగ్, డీటీ సీఎస్ ఉమాపతి, నాయబ్ తహసీల్దార్ నీతా, శ్రీనివాస్, ఏపీఎం దేవరాజ్, ఆర్ఐ తిరుపతి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాల చెల్లింపులో వీవోఏ చేతివాటం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 12: మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామంలో స్త్రీనిధి కింద రుణాలు తీసుకున్న మహిళలు తిరిగి కిస్తీలు చెల్లించే విషయంలో సంబంధిత వీవోఏ అదనపు వసూళ్లకు పాల్పడినట్లు గ్రామానికి చెందిన ఓ నాయకుడు నెల క్రితం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు స్త్రీనిధి ఇన్‌చార్జి ఆర్ఎం భూకైలాస్, అసిస్టెంట్ మేనేజర్ గంగజల, ఏపీఎం విమోచన, సీసీ సూరయ్య గ్రామానికి వెళ్లి సంఘాల వారీగా మహిళలను విచారణ చేశారు. 21 మహిళా సంఘాల నుంచి తిరిగి రుణాలు చెల్లించే విషయంలో వీవోఏ వనజ అదనపు వసూళ్లకు పాల్పడినట్లు గుర్తించారు. సుమారు రూ. 60 వేల వరకు అదనపు వసూళ్లు జరిగాయని, వాటిని రికవరీ చేశారు. అలాగే వీవోఏను విధుల్లోంచి తొలగించారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

వెల్గటూర్, నవంబర్ 12: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర ఈనెల 15న జగిత్యాల జిల్లాకు చేరుకుంటుందని, మాల కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాలల మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పొనగంటి రాజన్న, జిల్లా కార్యదర్శి చెనెల్లి సుమన్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పులి లక్ష్మణ్, కార్యదర్శి జూపాక కిరణ్, మండల ఉపాధ్యక్షుడు అలుగునూరి సతీశ్, నాయకులు తిరుపతి, కూస వినోద్, పోచయ్య, రత్నం, రాజారావు పాల్గొన్నారు.

పాదయాత్రలో జేబు దొంగలు

మేడిపల్లి, నవంబర్ 12: కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మంగళవారం చేపట్టిన పాదయాత్ర మేడిపల్లి మండల కేంద్రానికి చేరుకోగా, రైతులు, నాయకులను లక్ష్యంగా చేసుకొని జేబు దొంగలు తమ చేతి వాటం ప్రదర్శించి, జేబులు లూటీ చేశారు. పాదయాత్రలో పాల్గొన్న రైతులు, నాయకులు గమనించి జేబు దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. సుమారు రూ. 50 వేల వరకు దొంగిలించినట్లు రైతులు, నాయకులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 12: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఏవో రాజ్‌కుమార్ మంగళవారం తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుకాణంలో ఉన్న ఎరువుల స్టాక్ నిల్వలను బోర్డుపై నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో వినోద్, సహకార సంఘం సీఈవో సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏవో

సారంగాపూర్, నవంబర్ 12: మండల కేంద్రంలోని నాయకపు గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో ప్రదీప్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమశాతం పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేశ్, ప్యాక్స్ కార్యదర్శి శివకుమార్, సిబ్బంది భూమేశ్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధర్మపురి, నవంబర్ 12: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. నక్కలపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

మెట్‌పల్లి, నవంబర్ 12: మెట్‌పల్లి డీఎస్పీగా రాములు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు స్థానిక పోలీసులు స్వాగతం పలికారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని..

- పురుగుల మందు తాగిన భర్త
- చికిత్స పొందుతూ మృతి
- ధర్మపురిలో విషాదం

ధర్మపురి, నవంబర్12: గొడవలతో కొడుకును తీసుకొని భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ధర్మపురి పట్టణంలో జరిగింది. ఎస్ఐ మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మపురి పట్టణానికి చెందిన యువకుడు మూటపల్లి నవీన్(34)కు లావణ్య అనే యువతితో 13 ఏండ్ల క్రితం వివాహమైంది. వీరికి ఎనిమిదేండ్ల బాబు ఉన్నాడు. భార్యాభర్తలకు గొడవలు జరిగిన కారణంగా లావణ్య కొడుకుతో సహా పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్థాపానికి గురైన నవీన్ సోమవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు జగిత్యాల దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. నవీన్ తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, నవీన్ మృతిపై కేసు నమోదు కాకుండానే కుటుంబసభ్యులు మృతదేహాన్ని అంత్యక్రియల కోసం గోదావరికి తరలిస్తుండగా, విషయం తెలుసుకున్న ఎస్ఐ మహేశ్ అడ్డుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించగా, పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. నవీన్ కుటుంబసభ్యులకు అవగాహన లేక పోవడం వల్ల ఇలా జరిగిందని ఎస్ఐ వివరించారు.

అలరించిన స్వాగతోత్సవం

మెట్‌పల్లి, నవంబర్ 12: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం స్వాగతోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ నిరంజన్ రెడ్డి, ప్రముఖ వైద్యురాలు హెప్సిబా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే, ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన సర్కారు

కోరుట్ల/ కోరుట్ల రూరల్/ మేడిపల్లి, నవంబర్ 12: కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి అన్నదాతలను విస్మరిస్తున్నదని రైతులు మండిపడ్డారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మంగళవారం చేపట్టిన పాదయాత్రలో పలువురు రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. వారి మాటల్లోనే..

హామీలు నెరవేర్చడంలో సర్కారు విఫలం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల రైతు సమస్యలపై పోరాడుతున్నరు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన హామీలను నెరవేర్చడంలో అధికారంలోకి వచ్చినంక విఫలమైంది. రైతులకు రుణమాఫీ అన్నరు, కొద్ది మందికి మాత్రమే చేసింద్రు. రైతుల కోసం పోరాడుతున్న సంజయ్ అన్నకు మా రైతుల మద్దతు ఎప్పుడూ ఉంటది.

-రాజరెడ్డి, రైతు, ఎర్దండి, మల్లాపూర్ మండలం

బోనస్‌పై సీఎం మాటమార్చిండు..

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేస్తున్న పాదయాత్ర హర్షనీయం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయింది. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన సీఎం ఇప్పుడు మాటమార్చిండ్రు. ఎలాంటి ఆంక్షలు లేకుండా వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలె. రైతు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఎమ్మెల్యే చేస్తున్న పాదయాత్ర అందరికీ స్ఫూర్తిదాయకం.

-రాజన్న, రైతు, రత్నాపూర్, మల్లాపూర్ మండలం

రైతన్న కోసం పరితపించే వ్యక్తి సంజయ్

ఎమ్మెల్యే సంజయ్ రైతన్న శ్రేయస్సు కోసం పరితపిస్తడు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు మరిచింది. అందరికీ రుణమాఫీ అని చెప్పి కొంతమందికి మాత్రమే చేసింద్రు. వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని మాట తప్పింద్రు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన వసతులు లేవు. రైతు సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్ అయింది. ఎమ్మెల్యే మా కోసం చేస్తున్న పాదయాత్ర నిజంగా అభినందనీయం.

-రాజేందర్, రైతు, చిన్నమెట్‌పల్లి, కోరుట్ల మండలం

ఇప్పటికైనా సర్కారు కళ్లు తెరువాలె

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైంది. ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్రతోనైనా కళ్లు తెరువాలె. చాలా మంది రైతులకు రుణమాఫీ అందక అవస్థలు పడుతున్నరు. ఎన్నికలకు ముందు ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామన్నరు. ఇప్పుడేమో కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లు తెచ్చిన రైతులకే బోనస్ అని తిరకాసు పెట్టింద్రు. సంజయ్ చేస్తున్న పాదయాత్ర రైతులకు మేలు చేస్తది.

-చెన్నారెడ్డి, రైతు, ధర్మారం, మల్లాపూర్ మండలం

రైతుల గుండెల్లో ఉన్నది కేసీఆరే..

ప్రాణాలు పనంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలు నెరవేర్చి రైతుల గుండెల్లో ఉన్నరు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరి సాగుకు ముందే రైతు బంధు డబ్బులు బ్యాంకుల్లో జమయ్యేవి. రేవంత్‌రెడ్డి మాత్రం ఎన్నికల్లో చెప్పిన హామీలు కూడా నెరవేర్చలేదు. వానకాలం పంటలు కోసినా రైతుభరోసా ఇంకా రాలేదు. యాసంగి సీజన్‌కు వస్తవో రావో తెల్వది.

- నలువాల భూమయ్య, రైతు, దమ్మన్నపేట, మేడిపల్లి మండలం

ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం

కోరుట్ల, నవంబర్ 12: కోరుట్లలో ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పాదయాత్ర సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను మున్సిపల్ సిబ్బంది తొలగించడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కక్ష సాధింపు చర్య అని వ్యాఖ్యానించారు.

కలెక్టర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల రూరల్, నవంబర్ 12: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై కొంతమంది రైతుల పేరుతో చేసిన దాడిని టీఎన్జీవో నాయకులు ఖండించారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం టీఎన్జీవో కార్యదర్శి మామిడి రమేశ్ విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో టీఎన్జీవో నాయకులు కందుకూరి రవిబాబు, బద్ధం రాజేందర్ రెడ్డి, జీఎస్ఆర్ విజేందర్, గొడిసెల అశోక్ రాజ్, లక్కం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహ స్వామికి మకర తోరణం బహూకరణ

సారంగాపూర్, నవంబర్ 12: బీర్‌పూర్‌లోని లక్ష్మీనర్సింహ స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన వంగపల్లి సీతమ్మ-జగ్గారావు పేరిట వారి కుటుంబసభ్యులు మంగళవారం రూ. 6.20 లక్షల విలువైన వెండి మకర తోరణం బహూకరించారు. కార్యక్రమంలో నాయకుడు వంగపెల్లి కృష్ణారావు, అర్చకులు మధుకుమార్, సంతోష్‌కుమార్, ఆలయ సిబ్బంది వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణపై వాల్మీకి ఆవాసం కృషి అభినందనీయం

జగిత్యాల రూరల్, నవంబర్ 12: పిల్లల సంరక్షణ, విద్య పట్ల వాల్మీకి ఆవాసం చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా స్థాయి తనిఖీ కమిటీ చైర్మన్, అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ, బాలల రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన జిల్లా స్థాయి తనిఖీ కమిటీ వసతి గృహాల పనితీరు, స్థితిగతులపై మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆవాస నిర్వాహకులు పిల్లలపై చూపుతున్న శ్రద్ధ, విద్యాబోధన, భోజన వసతి, ఇతర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలల దినోత్సవాన్